**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   బుధవారం 5 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## వరంగల్ కి మొదటి ఒలింపిక్ బహుమతి




**హన్మకొండ సెప్టెంబర్ 4(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్)** ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించారు.మంగళవారం రాత్రి పారిస్ లో జరిగిన 400 మీటర్ల టీ-20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలవడంతో కాంస్య పతకం సాధించింది. దీప్తి స్వస్థలం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామం.

### వరద బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ...

# ప్రజలకు అండగా ప్రభుత్వం




**మన వార్త** వరదల్లో చిక్కుకుని చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట, కునారంలో ఇటీవల నీటిలో మునిగి చనిపోయిన చెప్యాల పవన్, గోస్కుల కుమార్ కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్?గ్రేషియా మంజూరు చేసింది.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో కలిసి వంశీకృష్ణ మృతుల కుటుంబాలకు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. వరద ప్రమాదంలో కుమార్, పవన్ చనిపోవడం బాధాకరమని ఎంపీ అన్నారు. వరదలతో నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. భారీ వర్షాలు పడుతున్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విపత్తును బీఆర్ఎస్ రాజకీయంచేస్తున్నది: ఎమ్మెల్యే విజయరమణారావు...వరద విపత్తును బీఆర్ఎస్ రాజకీయం చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆరోపించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టిన కాంగ్రెస్? సర్కారును బద్నాం చేసేలా బీఆర్ఎస్ నాయకులు ప్రకటనలు చేయడం దుర్మార్గం అన్నారు. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల చొప్పున అందజేశామని, వారి కుటుంబాలను ఆదుకుంటామన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.10 వేలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు గోపగాని సారయ్య, గాజనవేన సదయ్య, ప్రకాశరావు, కాల్వ శ్రీరాంపూర్ తహసీల్దార్ గర్రెపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం...



**మన వార్త** ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే వర్షాలు.. వరదలతో అతలాకుతలం అవుతోంది.. ముఖ్యంగా విజయవాడ సిటీ.. పరసిర ప్రాంతాల్లో పరిస్థితి చిత్తడిగా మారిపోయింది..వేలాది మంది బాధితులు.. ఆహారం, తాగునీటి కోసం వేచిచూడాల్సిన పరిస్థితి.. మరోవైపు.. బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నాలు సాగిస్తోంది.. ఇప్పుడిప్పుడే వర్షం నుంచి అంతా తేరుకుంటుండగా.. ఏపీకి మరో అల్పపీడనం ముప్పు తప్పదంటూ వాతావారణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు మళ్లీ కలవర పెడుతున్నాయి..ఈ నెల 5వ తేదీన పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం క్రమేపీ బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ చెబుతుంది.. అల్పపీడనం బలపడటానికి అనుకూలంగా రుతుపవన ద్రోణులు మారుతున్నాయని.. దీని ప్రభావంతో వచ్చే 24 గంటల్లో కృష్ణా జిల్లా.. గుంటూరు జిల్లాలకు మరోసారి వర్షం హెచ్చరికలు జారీ చేసింది.. ఎన్టీఆర్ జిల్లాతో పాటు కృష్ణా జిల్లాలకు “ఆరేంజ్” బులెటిన్ హెచ్చరికలు జారీ చేసింది.. వచ్చే 24 గంటల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.. ఇదే సమయంలో వరద ముంపు స్వల్పంగా పెరిగే అవకాశం ఉందని.. కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలకు ఎల్లో వార్నింగ్ బులెటిన్ విడుదల చేశారు.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు వాతావరణశాఖ అధికారులు..

### వేములవాడ రాజన్న ఆలయానికి శ్రావణమాసం

# సందర్భంగా కోట్ల ఆదాయం...



**మన వార్త** దక్షిణ కాశీగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వరస్వామికి శ్రావణ మాసం కాసుల వర్షం కురిపించింది.స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. శ్రావణ మాసం మొత్తం తాకిడి పెరిగింది. దీంతో ఆలయానికి వివిధ విభాగాల ద్వారా రూ.6.87,22,090 ఆదాయం సమకూరింది. ముఖ్యంగా సోమవారాల్లో మహా శివరాత్రి జాతరను తలపించే రీతిలో తరలివచ్చారు. పెద్ద ఎత్తున హుండీలో కానుకలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, కుంకుమ పూజలు, బ్రేక్ దర్శనం, అభిషేకాలు, తదితర పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కోడె మొక్కుల ద్వారా రూ.1.79 కోట్ల ఆదాయం రాగా, వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల ద్వారా రూ.12.33 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

## వరద బాధితులకు అండగా నిలిచిన ఎంప్లాయీస్...




**-సీఎంఆర్ఎఫ్?కు ఒక రోజు వేతనం...**

**మన వార్త** వరద బాధితులను ఆదుకునేందుకు సినీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ముందుకొస్తున్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలుగు రాష్ట్రాలకు చెరో రూ.5 లక్షల చొప్పున విరాళం ప్రకటించిన తర్వాత ఒక్కొక్కరుగా వరద సాయం అందజేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ తమ ఒక రోజు వేతనాన్ని (దాదాపు రూ.130 కోట్లు) వరద బాధితుల కోసం విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వివిధ ఉద్యోగ సంఘాల నేతలు మంగళవారం సెక్రటేరియెట్?లో సీఎస్ శాంతి కుమారిని కలిసి సమ్మతి పత్రం ఇచ్చారు. కొందరు ఉద్యోగులు మహబూబాబాద్?లో నేరుగా సీఎం రేవంత్?ను కలిసి విరాళాల గురించి వివరించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఒక నెల వేతనం రూ.2.75 లక్షలను ముంపు బాధితుల కోసం సీఎంఆర్ఎఫ్?కి ఇచ్చారు.రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడం బాధాకరమని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. సీఎస్ శాంతి కుమారిని కలిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసిందని, రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉద్యోగులు విధుల్లో నిమగ్నమయ్యారని తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇదే అతిపెద్ద విపత్తు అని, ఇలాంటి సమయంలో తమ వంతుగా ప్రభుత్వానికి చేయూతనిచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.విరాళాలు ప్రకటించిన నటులుటాలీవుడ్ హీరోలు బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ వేర్వేరుగా రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.50 లక్షల చొప్పున ఒక్కొక్కరు కోటి రూపాయల విరాళం ప్రకటించారు. మరో హీరో విశ్వక్ సేన్ రూ.10 లక్షలు, వైజయంతీ మూవీస్ రూ.25 లక్షలు, త్రివిక్రమ్ శ్రీనివాస్, నాగవంశీ, చిన్నబాబు కలిసి రూ.50 లక్షల విరాళం ప్రకటించారు. హీరో సిద్దు జొన్నలగడ్డ 2 రాష్ట్రాలకు వరద సహాయ నిధికి రూ.15 లక్షల చొప్పున మొత్తం రూ.30 లక్షల విరాళం ప్రకటించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper


చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


### చేతబడి నెపంతో వ్యక్తితో పాటు మరో ఇద్దరు

## మహిళలపై గ్రామస్తుల దాడి...



**మన వార్త** తెలంగాణ మెదక్ జిల్లాలో మంగళవారం దారుణ ఘటన చోటు చేసుకుంది. మెదక్ జిల్లా టేక్మాల్ పంచాయతీ పరిధిలోని గొల్లగూడెంలో చేతబడి చేస్తున్నారనే నెపంతో రాములు అనే వ్యక్తితో పాటు మరో ఇద్దరు మహిళలపై గ్రామస్తుల దాడికి పాల్పడ్డారు.ఈ ఘటనలో రాములు మృతి చెందగా మరో ఇద్దరి మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఏఎస్పై దయానంద్ తెలిపిన వివరాల ప్రకారం.. కొల్చారం మండలం మందాపూర్ గ్రామానికి చెందిన దేవునికాడి రాములు(65)కు విరేచనాలు అవుతుండటంతో టేక్మాల్ పీహెచ్సీ, బొడ్మట్పల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకొచ్చారు. అయినా ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం తెల్లవారుజామున పరిచయస్తురాలు బాలమణి రాములుకు దిష్టి తీసి ఆ వస్తువులను రోడ్డు వద్ద ఉంచారు.ఇది గమనించిన కొందరు గ్రామస్థులు కోపోద్రిక్తులై వారిద్దరితోపాటు మరో మహిళను ఇంటి నుంచి బయటకు లాక్కొచ్చి విచక్షణారహితంగా దాడి చేశారు. ఆపై ఊరి నుంచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేయడంతో ముగ్గురూ గాయాలతో జోరువానలో శివారులోని ఓ చెట్టు కిందకు చేరారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అనారోగ్యంతో ఉన్న వ్యక్తి అప్పటికే మృతి చెందగా.. మహిళలిద్దరూ చికిత్స పొందుతున్నారు. అతని కుమారుడు శివకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి ఎస్పీ రోహిత్ రాజ్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4( మన వార్త ప్రతినిధి)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భారీ వర్షాల కారణంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా పలు సూచనలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెల్ఫీ ఫొటోస్ కోసం వాగులు,వంకలు,నదులు వద్దకు వెళ్లి ప్రమాదాలకు గురి కావొద్దు,వరద నీటితో నిండిపోయిన రోడ్లను దాటడానికి ప్రయత్నించవద్దు.వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయి.వాహనాల టైర్లు జారి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నది.కావున వాహనదారులు నెమ్మదిగా తమ వాహనాలతో ప్రయాణించాలి.భద్రాచలం వద్ద గోదావరి నది పెరుగుతున్నది కావున పరిసర ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి. జిల్లా యంత్రాంగం సూచనలు మేరకు ఎప్పటికప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అధికారులకు సహకరించాలి.ఏదైనా ప్రమాదం ఎదురైతే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయ సహకారాలు వినియోగించుకోవాలి.జిల్లా పోలీస్ శాఖ 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటుంది.ప్రజల రక్షణ కొరకు తప్పనిసరి పరిస్థితుల్లో పోలీసు వారు విధించిన ఆంక్షలును ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని వెల్లడించారు

## అక్రమ కట్టడాలు కూల్చని మున్సిపల్ అధికారులు ఉండి ప్రయోజనం ఏంటి...?

**-అదుపు లేకుండా అక్రమ కట్టడాలు...**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు...**
**-అవినీతికి అలవాటు వడుతూ విచ్చలవిడిగా పర్మిషన్లు ...**



వివరాల్లోకి వెళ్తే సికింద్రాబాద్ జోన్ ముషీరబాద్ సర్కిల్ పరిధిలోగల శివం రోడ్డులోని పక్కింటి ఇంటి నెం: 2-2-1109 **BK/LIG** లో నిర్మించిన అక్రమ నిర్మాణం శరవేగంగా కొనసాగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తున్నారు.సికింద్రాబాద్ జోన్ ముషీరాబాద్ సర్కిల్ పరిధిలో ఒక నిర్మాణం శరవేగంగా కొనసాగుతుంది.అయితే ఆ నిర్మాణం పర్మిషన్ ఒకల ఉంటే నిర్మాణం మరోలా ఉంటుంది.జి.హెచ్.ఎం.సి నిబంధనలను ఉల్లంఘించి ఒకే కట్టడంగా నిర్మించమే గాక ఇచ్చిన అనుమతికిమించి స్టిల్ట్ - 5 గా భవనాన్ని నిర్మించడం జరుగుతుంది.కాబట్టి అట్టి విషయం గురించి స్థానిక సర్కిల్ డిప్యూటి కమీషనర్ గారికి పలుమార్లు ఫిర్యాదు చెయ్యడం జరిగింది. ఫిర్యదు చేసి వారం రోజులు గడుస్తున్న కూడా అక్రమ నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.గత సంవత్సరం డిసెంబర్ నెల 27వ తేదిన మున్సిపల్ శాఖమంత్రి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జారి చేసిన కూడా ఆ ఆదేశాలను లెక్కచెయ్యకుండా ముషీరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కావున %ూాదీ ్రాూూూ% చట్టం ప్రకారం ఈ ఫిర్యాదును అనుసరించి పైన పేర్కొన్న భవనాన్ని తనికీలు చేసి తగిన చర్యలు తీసుకోగలరని అలాగే అక్రమ నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యంవహిస్తున్న ముషిరాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులను విచారించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని విన్నవించుకుంటున్నాం.

## 130 కోట్ల విరాళం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

**సెప్టెంబర్ 4( మన వార్త ప్రతినిధి )**




భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఈరోజు మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు సతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగులందరినీఅభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక. మనస్పూర్తిగా వారిని అభినందిస్తున్నాను. త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు. తెలంగాణ ప్రజలు విపత్తులో ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు

## వర్షబావ ప్రాంతాలలో పర్యటించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బీఆర్ఎస్ నేత

**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,04,(మన వార్త)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ 26వ వార్డు కె.వి.ఆర్ వ్యాలిలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షాభావ ప్రాంతాలతో పాటు లోతట్టు పరిసరాల్లో పర్యటించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీటి ముంపు సమస్య తలెత్తకుండా ఇప్పటికే శాశ్వత ప్రతిపాదికన చర్యలు తీసుకోవడం ద్వారా ముంపు ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేందుకు గాను చర్యలకు శ్రీకారం చుట్టామని తెలిపారు.లోతట్టు పరిసర ప్రాంతాలలో పర్యటించడం ద్వారా సమస్యలను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. ఈ తరుణంలో ఎప్పటికప్పుడు ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ నాలాల పూడికతీత,రోడ్లపై వర్షపు నీరు నిలువ లేకుండా చూడటం, గుంతలను పూడ్చుతం,రోడ్లపై విరిగిన చెట్లను తొలగింపు వంటి తదితర పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పునరుద్ధరణ పనులను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..




## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాలి...తక్షణమే వేతనాలను పెంచాలి...

**-యర్రగాని కృష్ణయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4 (మన వార్త ప్రతినిధి)**

సింగరేణికి ఈ సంవత్సరం అనగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను వచ్చిన లాభాల్లో నుండి పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులందరికీ లాభాల్లో వాటా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-%ూ×ఖజ% కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కృష్టాపర్ డిమాండ్ చేశారు. బుధవారం నాడు కొత్తగూడెం కార్పొరేటు పరిధిలోని ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల గేట్ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో వేల కోట్ల రూపాయలు లాభాలు రావడానికి కాంట్రాక్టు కార్మికుల శ్రమ ఉన్నదని వారి శ్రమకు గుర్తింపు నివ్వాలని,పర్మనెంట్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగా ఈసారి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు.అనేక సంవత్సరాల నుండి వేతనాలు పెంచకుండా గత ప్రభుత్వం,యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని దీనివల్ల కాంట్రాక్ట్ కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఆవేదనకు గురవుతున్నారని తెలిపారు.గత నెల 31వ తేదీన ముఖ్యమంత్రి గారి సమక్షంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారి సారధ్యంలో ప్రజాసంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ప్రభుత్వం తక్షణమే వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి ఎఐటియుసి ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, విష్ణు, చంద్రశేఖర్, అన్వర్, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలి....

**-పేద ప్రజల పెళ్ళికి కొండంత భరోసా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్.....**
**-గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్....**
**గజ్వేల్ సెప్టెంబర్ 4(మన వార్త ప్రతినిధి జీ మురళి)**



పేద ప్రజల ఇళ్లల్లో పెళ్ళికి కొండంత భరోసాగా నిలిచిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంజూరి చేసి వెంటనే లబ్ధిదారులకు అందచేయాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గత సంవత్సర కాలంలో పెళ్లిళ్లు చేసుకొని అప్లయి చేసుకున్న లబ్ధిదారులకు నేటికి చెక్కులు అందకపోవడం విచారకరమని అన్నారు. పేద ప్రజలు తమ బిడ్డల పెళ్లిళ్లు చేయడానికి పడే కష్టాలను కళ్ళారా చూసే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు తీసుకువచ్చి రాష్ట్రంలో లక్షలాది పేద కుటుంబాలకు లక్ష నూట పదహారు రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పాటు జరిగి తొమ్మిది నెలలు కావస్తున్నా ఒక్క దఫా కూడా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయలేదని అన్నారు. గత సంవత్సర కాలం క్రితం పెళ్లి జరిపిన పేద కుటుంబాలకు లక్ష రూపాయల ప్రభుత్వ సహాయం ఎంతో పెద్దదని వెంటనే చెక్కుల పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో నాలుగు, ఐదు వందల మంది లబ్ధిదారులు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులకోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని అన్నారు. వెంటనే శాఖల వారీగా ఎస్సీ , బీసీ, మైనారిటీ శాఖల ద్వారా నిధులు సమీకరించుకొని చెక్కులను అందించాల్సిందిగా జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నామని అన్నారు.

## మూలవాగు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన చల్మెడ

**- రద్దయిన జీవో ను వెంటనే అమలు చేసి రోడ్లను వేయాలని డిమాండ్...**



**కోనరావుపేట సెప్టెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి)**

కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ తదితర మూల వాగు పరివాహక ప్రాంతాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పరివాహక ప్రాంతాలైన నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండపూర్ పెట్టి వాగులు పొంగిపొర్లడంతో పలు చోట్ల కట్టలు తెగి గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బంది నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న చల్మడ గారు వెంటనే జలమయమైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మూలవాగు అనుసంధానమై ఉన్న పలు గ్రామాలకు రోడ్లు వేయించాలని జీవో తీసుకువస్తే ఆ జీవోను అమలు చేస్తే ఎక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జీవోను రద్దు చేయించడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే మూలవాగుకు అనుసంధానమైన రోడ్లను వేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మండలాధ్యక్షుడు దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ,కదిరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మిర్యాల ప్రభాకర్, చంద్రయ్య గౌడ్ ,ప్రతాపరెడ్డి, మ్యకాల ఎల్లయ్య, వంగ శ్రీనివాస్, రాములు, ప్రవీణ్, మోహన్, శివతేజ, తదితరులు ఉన్నారు

## సబ్ స్టేషన్ స్థల పరిశీలన



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,04,(మన వార్త)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంబిపూర్, మల్లంపేట్ మరియు బౌరంపేట్ గ్రామంలో 3 -ఫేస్ కరెంటు ఒడిదుడుకులు మరియు కరెంటు రాకపోవడంతో గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారి దృష్టికి కె .వి ఆర్ ,స్ప్రింగ్ వుడ్స్ , ప్రణీత్ నతురల్ బౌంటీ మరియు ల్యక్ రిడ్జ్ కాలనీ వాసులు విన్నపించగా వారు వెంటనే స్పందించి **S.E ,D.E** మరియు **A.E** గార్లతో మాట్లాడి సబ్ స్టేషన్ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఈ రోజు శంబిపూర్, మల్లంపేట్ మరియు బౌరంపేట్ గ్రామంలో సబ్‌స్టేషన్ ఏర్పాటు స్థలాన్ని పై అధికారులతో పరిశీలించారు . ఈ కార్యక్రమంలో **NMC** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రాన్స్కో **SE** రంజీ, **ADE**- అరుణ్, **SE** రవికుమార్, **DE** -జీడిమెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, **AE** బాచుపల్లి- శాంత కుమార్, %ణజు% కూకట్పల్లి -చక్రవర్తి , **ADE** మియాపూర్-హరికృష్ణ, %ూజు% భౌరంపేట్- సాయికుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి..



**వేములవాడ, సెప్టెంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన వడ్లకొండ సంతోష్ ,సగ్గు లక్ష్మీ, కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి , కౌన్సిలర్ నరాల శేఖర్, వంగల శ్రీనివాస్, మంత్రి నాగభూషణం, నాయిని రవీందర్, విజయ్ యాదవ్, శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన గజ్వేల్ మార్కెట్ కమిటీ పాలకమండలి



**గజ్వేల్ సెప్టెంబర్ 4(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా నరేందర్ రెడ్డి బుదవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాభావ నేపథ్యంలో సాదాసీదాగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని, అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకోగా, త్వరలోనే పెద్ద ఎత్తున ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గజ్వేల్ మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లక్ష్యంగా కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు. కాగా తమ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి లకు రుణపడి ఉండడంతో పాటు వారి ఆశయాల కనుగుణంగా పనిచేస్తామని వివరించారు. కాగా వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదయ్య, నల్ల భానుప్రియ, రామా గౌడ్, నర్సింలు గౌడ్, వెంకటస్వామి లు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. కాగా మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ పాలకమండలిచే బాధ్యతలు స్వీకరింపజేశారు.

## మూలవాగు పరివాహక ప్రాంతాలను పరిశీలించిన చల్మెడ

**–రద్దయిన జీవో ను వెంటనే అమలు చేసి రోడ్లను వేయాలని డిమాండ్..**



**వేములవాడ సెప్టెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్ తదితర మూల వాగు పరివాహక ప్రాంతాలను బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పరివాహక ప్రాంతాలైన నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండపూర్ పెట్టి వాగులు పొంగిపొర్లడంతో పలు చోట్ల కట్టలు తెగి గ్రామస్తులకు రాకపోకలకు ఇబ్బంది నెలకొంది. ఈ విషయం తెలుసుకున్న చల్మడ గారు వెంటనే జలమయమైన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మూలవాగు అనుసంధానమై ఉన్న పలు గ్రామాలకు రోడ్లు వేయించాలని జీవో తీసుకువస్తే ఆ జీవోను అమలు చేస్తే ఎక్కడ బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేరు వస్తుందని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జీవోను రద్దు చేయించడంతో ఇలాంటి సమస్యలు తలెత్తుతున్నాయని, వెంటనే మూలవాగుకు అనుసంధానమైన రోడ్లను వేయాలని ఆయన డిమాండ్ చేశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మండలాధ్యక్షుడు దేవయ్య సీనియర్ నాయకులు రాఘవరెడ్డి ,కదిరి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, మిర్యాల ప్రభాకర్, చంద్రయ్య గౌడ్ ,ప్రతాపరెడ్డి, మ్యకాల ఎల్లయ్య, వంగ శ్రీనివాస్, రాములు, ప్రవీణ్, మోహన్, శివతేజ, తదితరులు ఉన్నారు.

## పిల్లల ఎత్తు, బరువు తప్పనిసరిగా కొలవాలి



**–పోషణ మాసం కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**రుద్రంగి సెప్టెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల ఎత్తు, బరువు తప్పనిసరిగా కొలవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా రుద్రంగిలోని ఆరు అంగన్వాడి కేంద్రాలను బుధవారం ఒక చోట చేర్చి, వీహెచ్ ఎస్ఎన్ లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా పిల్లల ఎత్తు, బరువు కొలువగా, ఈరోజు కేంద్రానికి రాని వారికి రేపు కొలువాలని కలెక్టర్ ఆదేశించారు. వారి ఎత్తు, బరువు ఆధారంగా పోషకాహారం ఇవ్వాలని సూచించారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వివరించారు. ఇక్కడ డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, డిఎంహెచ్ఓ వసంతరావు, సిడిపిఓ సుచరిత, సూపర్ వైజర్ మమత తదితరులు పాల్గొన్నారు.రుద్రంగిలో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపాలి రుద్రంగిలో స్మశాన వాటిక నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రుద్రంగిలో స్థలాన్ని పరిశీలించి, వివిధ నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని ఎంపీడీఓ నటరాజ్ ను ఆదేశించారు. వడ్డెర కాలనీ లో రోడ్డు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పరిశీలించారు. రోడ్డు, కేజీబీవీలో ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీలత, ఎంపీఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో అన్నదాన సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..



**–ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**–స్థలాన్ని పరిశీలించిన విప్, కలెక్టర్...**

**వేములవాడ, సెప్టెంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం సన్నిధిలో అన్నదానం సత్రం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలోని శివార్చన మండపం,వద్ద సత్రం నిర్మాణానికి స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ వినోద్ రెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ అండ్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తాను ఇటీవల స్వామి వారి దర్శనం సందర్భంగా చేసిన ప్రకటనలో భాగంగా ఈ రోజు స్థల పరిశీలన చేశామని తెలిపారు. రాజన్న భక్తులకు సులభంగా వేగంగా దర్శనం, వసతి ఇతర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తునామని తెలిపారు. అలాగే భక్తులకు నిత్యం అన్న దానం అందేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. రోజు 15,000 మంది భోజనం చేసేలా భవనాన్ని నిర్మించెలా ప్రతిపాదనలు రూపొందించాలని, ఈ శనివారం లోగా అందజేయాలని, అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్,ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఈ ఈ రాజేష్ డి ఈ రఘునందన్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు అశోక్, ఎడ్ల శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

## జోగాపూర్, మర్రిగడ్డ, ఐడీఓసీలో యూనిట్స్ ఓపెన్..

**–యూనిట్స్ ప్రారంభంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**
**–హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...**



**వేములవాడ, సెప్టెంబర్ 04 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో ( టీఎస్ ఈఆర్ పి – డి ఆర్ డిఏ) భాగంగా వెలుగు స్వయం స్వశక్తి సంఘం వారి ఆద్వర్యంలో రూ. మూడు లక్షల బ్యాంక్ రుణంతో శ్రీ లక్ష్మీనరసింహా ఈవెంట్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయగా, మర్రిగడ్డ గ్రామంలో మణిదీప స్వయం స్వశక్తి సంఘం వారి ఆధ్వర్యంలో ఎంటర్ప్రైజ్ రూ. 3.50 లక్షలతో ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అలాగే సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మహిళా శక్తి క్యాంటీన్ ను బ్యాంక్ లోన్ రూ. 3 లక్షలు, స్త్రీ నిధి నుంచి రూ. 2 లక్షలతో సుజాత– లక్ష్మి కలిసి ఏర్పాటు చేయగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రితో కలిసి బుధవారం ప్రారంభించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల సముదాయంలోని క్యాంటీన్లో టీ, ఆహారపదార్థాలు కొనుగోలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సమృద్ధి సాధించాలనే సద్దుదేశంతో ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మహిళలు పథకాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మిగితా వారికి ఆదర్శంగా నిలువాలని వివరించారు. పథకంలో భాగంగా జిల్లాలో మూడు యూనిట్లు ప్రారంభించుకోవడం అభినందనీయం అన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళను కోటీశ్వరులు గా చేసే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, ఏటా రూ. 20 వేల కోట్లు వెచ్చించి బ్యాంకు ద్వారా వారి జీవన ఉపాధిని పెంపొందించే కార్యక్రమాన్ని చేపడుతతూ మహిళా సాధికారికత లక్ష్యంగా ముందుకుపోతున్నామని విప్ తెలిపారు.జిల్లాలో ఇంచుమించు 9,985 మహిళా సంఘాలలోని 1,34,498 మంది సభ్యులు ఉన్న వారిలో ఎవరైతే ఉపాధి పరిశ్రమలు పెట్టుకోవడానికి ముందుకు వస్తున్నారో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 600 కోట్ల బ్యాంక్, స్త్రీ నిధి రుణాలు ఇప్పించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.మహిళలకు ఉపాధి కోసం 125 రకాల ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవు




**–డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి**

**జహీరాబాద్, సెప్టెంబర్ 4 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జహీరాబాద్ డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో, డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన పట్టణంలో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి పలు సూచనలు చేశారు. గణేష్ విగ్రహం ప్రతిష్టించే స్థలం వివాదస్పదం కానిదై ఉండాలని, విద్యుత్తు కొరకు ఆ శాఖ అధికారుల అనుమతి పొందాలని, గణేష్ మండపాల ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, మండపాల నిఘా కొరకు స్వచ్ఛంద కార్యకర్తలను ఏర్పాటు చేయాలన్నారు. మండపాలకు వచ్చే పూజా సామాగ్రిని శ్రద్ధగా పరిశీలించాలని, అత్యవసర పరిస్థితిలో సమాచారాన్ని అందించడానికి 100, 101, 108 ఎమర్జన్సీ నంబర్ల బోర్డులను మండపాల వద్ద ఉండాలన్నారు. ఇతర మతస్తులను రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకూడదని తమ భక్తులకు సూచించాలన్నారు. మత్తు పదార్థాలు సేవించిన వారిని మండపాల వద్దకు అనుమతించరాదని, ఊరేగింపులో బాణా సంచా, పెద్ద పెద్ద శబ్దాలు వచ్చే టపాసులు కాల్చకూడదన్నారు. స్థానిక డిఎస్పీ వద్ద ప్రత్యేక మైక్ అనుమతి పోంది, డిజెలు వాడరాదని, 70 డేసిబుల్స్ కంటే తక్కువ శబ్దం ఉండేటట్లు చూసుకోవాలన్నారు. పోలీసులు నిర్ణయించిన సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ, తహశీల్దారు, మున్సిపల్ కమీషనర్, డివిజన్ పరిది సిఐ లు, ఎస్ ఐ లు, విద్యుత్తు, నీటిపారుదల శాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సీఐ శివలింగం



**జహీరాబాద్, సెప్టెంబర్ 4 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై యువత అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం అన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిధి రంజోల్ పాలిటెక్నిక్ కళాశాలలో గ్రామీణ ఎస్ఐ ప్రసాద్ రావు ఏర్పాటు చేసిన సైబర్ నేరాల అవగాహన సదస్సులో సిఐ శివలింగం ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. డయల్ 100 పై అవగాహన కలిగి ఉండి, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100 కు కాల్ చేయాలని అన్నారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈమెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు, షీటీం ప్రతినిధి శానుబాయ్, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యేలను అవమానపరుస్తున్న పోలీస్ బాస్‌లు

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**



**శంకపట్నం,సెప్టెంబర్ 05(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఉమ్మడి నల్లగొండ జిల్లా భువనగిరిలో దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం (నకిరేకల్)కు పోలీసుల వల్ల జరిగిన ఘోర అవమానంపై స్పీకర్ కు ఫిర్యాదు చేయనున్నట్టు దళిత సామాజికవర్గానికి చెందిన మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు భువనగిరికి వచ్చే రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభృతులకు ఆహ్వానం పలికేందుకు హెలికాప్టర్ వద్దకి వెళుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం ను అడ్డుకోవడమే కాకుండా ఛాతిపై చేయి వేసి తోసివేసి ఘోరంగా అవమానించారని ఆయన ఆరోపించారు. ఇది ప్రభుత్వపరంగా జరిగిన తప్పిదం ఎంతమాత్రం కాదని, ఎస్సీలపట్ల పోలీస్ అధికారులకు ఉన్న చిన్నచూపు, చులకనభానం,దురహంకారమే కారణమని ఆయన పేర్కొన్నారు. దురహంకార పోకడలు గల పోలీసు అధికారులు అక్కడక్కడ ఉన్నారని, కరీంనగర్ పోలీస్ బాస్ కూడా ఇదే తరహా పోకడలను అనుసరిస్తున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆరోపించారు. మానకొండూర్ సీఐ పోస్టు ఖాళీగా ఉండటంతో అక్కడ సీఐని ముఖ్య మంత్రి గారి సహకారం తో నియమిస్తే దాన్ని కరీంనగర్ సీపీ రద్దు పర్చారని, త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించకుండా సీఐకు పోస్టింగ్ ఇవ్వడం కుదరదని మెలిక పెట్టగా, సీపీ సూచన మేరకు బోర్డ్ మీటింగ్ నిర్వహించి సీఐ పోస్టింగ్ ఇచ్చారని ఆయన తెలిపారు. అయితే నేను కాదన్నా ఎలా పోస్టింగ్ తెచ్చుకున్నావంటూ సదరు సీఐని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ధళిత ఎమ్మెల్యే ఇంకో దళిత అధికారికి సీఐ పోస్టింగ్ వేయిస్తారా? అనే చిన్నచూపు, దురహంకారంతోమే సీపీ అభ్యంతరానికి కారణమని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ సీపీ నిర్వాకాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తేనున్నటు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ తెలిపారు.

## సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వోడితల ప్రణవ్



**హుజూరాబాద్,సెప్టెంబర్ 04( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎవరు ఆపదలో ఉన్న, కష్టాల్లో ఉన్న వారికి అండగా ఉంటానని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నదని, హుజురాబాద్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉందని, ఎవరు ఆధైర్యపడవల్సిన అవసరం లేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ అన్నారు. వివిధ కారణాల వల్ల అనారోగ్యం చెందినవారికి వారి కుటుంబాలకు సిఎం,ఆర్,ఎఫ్ చెక్కులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ అందించారు. నియోజకవర్గంలో వివిధ కారణాల వల్ల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన నిరుపేదలందరికి సహాయం అందుతుందన్నారు. ప్రజల కోసం, రాష్ట్ర ప్రభుత్వం ఇంక కొని సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది

**వేములవాడ సెప్టెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు జానపాల వెంకటయ్య పదవి విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దదానికి వెంకటయ్య కృషి చేశారని కొనియాడారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వ్యక్తికే కానీ ఉపాధ్యాయ వృత్తికి కాదని అన్నారు విద్యార్థుల సిలబస్ పూర్తయే వరకు విద్యార్థులకు తన సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్

**జహీరాబాద్, సెప్టెంబర్ 4 ( మన వార్త ప్రతినిధి టి అశోక్ కుమార్):** జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి పారిశుధ్య పనులను పరిశీలించారు. బుధవారం ఉదయం కమీషనర్ పట్టణం లోని పలు వార్డులలో, ప్రధాన రోడ్లలో కలియ తిరుగుతూ, పారిశుధ్య కార్మికులకు పలు సూచనలు చేశారు. వర్షం ప్రభావంతో ఏవైనన ప్రమాద సంఘటనలు జరిగే అవకాశం ఉంటే తన దృష్టికి తేవాలని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది



**వేములవాడ సెప్టెంబర్ 04 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు జానపాల వెంకటయ్య పదవి విరమణ పొందడంతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దదానికి వెంకటయ్య కృషి చేశారని కొనియాడారు. అనంతరం వెంకటయ్య మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వ్యక్తికే కానీ ఉపాధ్యాయ వృత్తికి కాదని అన్నారు విద్యార్థుల సిలబస్ పూర్తయే వరకు విద్యార్థులకు తన సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కుటుంబ

## మడిపల్లి చెరువు గండి పూడ్చాలని ఎమ్మార్వో కు వినతి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 04(మన వార్త ప్రతినిధి):**
మడిపల్లి చెరువు గండి పూడ్చాలని మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేకమళ్ళ అశోక్ బుధవారం జమ్మికుంట తహసిల్దార్ రమేష్ బాబుకి వినతి పత్రాన్ని సమర్పించారు. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ పెద్ద చెరువు మడిపల్లి -అంకుశపూర్ ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న చెరువు దొరల హయాంలో అమాయక రైతులకు అమ్మి వాటిని పట్టా భూములుగా మార్చటం జరిగిందని. చెరువు ను కొన్నటువంటి అమాయక రైతులు మావి పట్టా భూములని మేము వ్యవసాయం చేసుకుంటామని అధికారులను తప్పుదోవ పట్టిస్తూ చెరువు నిర్మాణం జరిగినప్పుడు ఉన్నటువంటి తూము ఉండగా గత ప్రభుత్వ పెద్దల సహకారంతో ప్రత్యేకంగా అంకుషాపూర్ రోడ్డున చెరువుకు పెద్ద గండి పెట్టి చెరువులో చుక్క నీరు కూడా ఉండకుండా చేస్తున్నటువంటి దుస్థితి మడిపల్లి చెరువుకు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విపరీతమైనటువంటి వర్షాలు కురుస్తున్నప్పటికీ చెరువులు కుంటలు నిండి జలకలాడుతూ ఉంటే మడిపల్లి చెరువు మాత్రం విలవిల వాడిపోతున్నదని,ముఖ్యంగా నూతనంగా చెరువుకు పెట్టిన గండిని పూడ్చాలని, అమాయక రైతుల నుండి కబ్జాకు గురి అయిన చెరువు భూమిని స్వాధీనం చేసుకోవాలని అవసరమైతే హైడ్రా చట్టాన్ని ఉపయోగించుకోవాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఒకవేళ తక్షణ చర్యలు తీసుకోనట్లయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని తెలిపారు.

## కెయూ భూములను కాపాడాలి

**-ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్....**



హన్మకొండ సెప్టెంబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):కాకతీయ యూనివర్సిటీ భూములను రక్షించి కెయూ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబి ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు కాకతీయ యూనివర్సిటీ క్యాంటిన్ దగ్గర బుధవారం రోజున ఏబిఎస్ఎఫ్ కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించిన సమావేశంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ హాజరై మాట్లాడుతూ ఎన్నోసార్లు యూనివర్సిటీ అధికారులకు యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన వారిపైన చర్యలు తీసుకొని యూనివర్సిటీ భూములను రక్షించి యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రాలు ధర్నాలు చేసిన యూనివర్సిటీ అధికారులు స్పందించకపోవడం సిగ్గు చెటని అన్నారు ఇప్పటికైనా ఇంచార్జ్ వీసీ స్పందించి యూనివర్సిటీ భూములను కాపాడాలని యూనివర్సిటీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని అన్నారు సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ కి ఇచ్చిన భూములను బెటాలియన్ ఖాళీ చేసిన సందర్భంగా తిరిగి ఆ భూములను యూనివర్సిటీ స్వాధీనం చేసుకోవాలని అదేవిదంగా యూనివర్సిటీ కి అధిక బడ్జెట్ కేటాయించి యూనివర్సిటీలోని సమస్యలను పరిష్కరించాలని అన్నారు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పీజీ పాసై సర్టిఫికెట్స్ తీసుకుపోవడానికి వెళ్తే యూనివర్సిటీ అధికారులు విద్యార్థులకు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకుపోవాలని చెప్పడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పై చదువులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ లు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు లేనియెడల ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని మందనరేష్ హెచ్చరించారు ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ కేయూ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వీరాజ్ ఏబీఎస్ఎఫ్ కేయూ ఉపాధ్యక్షులు హర్షం చరణ్ అశోక్ రాజు కిరణ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకల చెరువును జర పట్టించుకోండని రైతుల ఆవేదన ....




**సైదాపూర్ ,సెప్టెంబర్ 4(మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో ఉన్న చిలకలచెరువు వర్షానికి కట్ట తెగి పంటపొలాలు జలమయమయ్యాయి అని, ఎన్నిసార్లు అధికారులకు విన్న వించుకున్న పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరుకపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఈ చెరువు కట్ట నుండి కరీంనగర్ కు దూరం తగ్గుతుందని , ఈ వరదకాలువకు వర్షాకాలం లో ఎక్కువ వరద వచ్చి రైతులు వ్యవసాయ బావుల వద్దకు పోవడానికి ఇబ్బందిగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చిలుకల చెరువు కు గతంలో రోడ్డాం నిర్మించిన అది వర్షాలకు కొట్టుకోవడం జరిగిందని %గూ×ఖీణా% నాయకులు బొల్లుమల్ల చందు అన్నారు .రైతు పక్షపాతిగా చెప్పుకునే ప్రభుత్వం ఇప్పటికైన ఈ వాగుపై ఒక బ్రిడ్జి నిర్మించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టి తే చుట్టూ పక్కల ఉన్న పొలాలకు సౌకర్యంగాను, గ్రామాలకు రవాణా సౌకర్యాలు తేలిక ఉంటుందని బొల్లమల్ల చందు అన్నారు

## పోలీసుల ఎదుట లొంగిపోయిన దళ సభ్యులు మిలేషియా సభ్యులకు రివార్డులు అందజేసిన ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4 (మన వార్త ప్రతినిధి )**
నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలు నచ్చక మావోయిస్టు పార్టీ అగ్ర నాయకుల వేధింపులు తట్టుకోలేక ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళ సభ్యులతో పాటు మరో ఏడుగురు మిలీసియా మరియు కమిటీ సభ్యులకు మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్ చెక్కుల రూపంలో రివార్డు నగదును అందజేశారు లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించి వారు మెరుగైన జీవితాన్ని గడిపే విధంగా కృషి చేయడంలో జిల్లా పోలీస్ శాఖ ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత సిపిఐ మావోయిస్టు కేవలం తమ ఉనికి కోసమే అమాయకులైన ఆదివాసి ప్రజలకు మాయ మాటలు చెప్పి బలవంతంగా పార్టీలో చేర్చుకొని వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తున్నారని అన్నారు లొంగిపోయి సాధారణ జీవితం గడపాలనుకునే మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు తమ బంధుమిత్రుల ద్వారా గాని దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో గాని పోలీస్ అధికారుల వద్ద గాని నేరుగా లొంగిపోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ఐపీఎస్. భద్రాచలం ఏ ఎస్ పి అంకిత్ కుమార్ సంక్వార్ ఐపీఎస్ ఎస్సై వెంకటప్పయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

## మడిపల్లి గ్రామంలో వైద్య శిబిరం..




**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త ప్రతినిధి ):**
జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని మడిపల్లి గ్రామములో డాక్టర్ పి సంధ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి,వారి రక్త పూతల నమూనాలను సేకరించి వైద్య పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ముగ్గురికి మలేరియా కిట్స్ ద్వారా పరీక్షలు మరియు ఒకరికి డెంగీ కిట్స్ ద్వారా పరీక్షలు చేశారు.గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై మరియు వ్యక్తి గత పరిశుభ్రత పై, పరిసరాల పరిశుభ్రత పై అవగహన కల్పించి, సూచనలు,సలహాలు ఇచ్చారు . ఈ వైద్య శిబిరం లో డాక్టర్ పి సంధ్య, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్, సూపర్ వైజర్ సదానందం, ఏ ఎన్ ఎం వనజ, సంధ్య మరియు ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు మీరే నీవు సమాజ నిర్మాణానికి పునాది రాళ్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 4 (మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం షేక్ అబ్దుల్ బాసిత్ , మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ టీచర్స్ కు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, దేశాన్ని ఏలే వారిని, ఇంజనీరిలను, డాక్టర్లను, శాస్త్ర వేత్తలను ఒక్కరేమిటి, సమాజాన్ని నడిపే ప్రతి ఒక్కరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే, అలాంటి ఉపాధ్యాయులను గౌరవించాలి. వారే లేకపోతే నేటి మీ హొదా ఎక్కడిది అన్నది ఆలోచించండి. దేశ నిర్మాతలను చిన్న చూపు చూడకండి, వారిని జీతగాళ్ళగా చూడరాదని కోరారు. పిల్లలు మీరు ఎదిగే కొద్దీ సంబరపడే నిస్వార్థ జీవులు మీ ఈ టిచర్లు అలాంటి పిల్లను కేవలం సంవత్సరం లో ఒక్కరోజు కాదు సంవత్సరం అంతా గౌరవం గా చూడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అద్యాపకురాలు పర్వీన్ సుల్తానా, శీరీషా, నీలా ప్రసన్న, నుసరత్, సరస్వతీ, జేఫిషా, విజయలక్ష్మీ, అనితా తదితరులు పాల్గొన్నారు

## సత్తా చాటిన జివిఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు...



**డాక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేత**
**(హైద్రాబాద్, సెప్టెంబర్ 4, మన వార్త )**
ఈ నెల 1వ తేదీన మేడ్చెల్ లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో జివిఆర్ కరాటే అకాడమీ నుండి 40 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. వీరికి కటా,కుమితి విభాగాలలో 27 బంగారు పతకాలు,17 రజిత పతకాలు,22 కాంస్య పతకాలు సాధించి చాంపియన్ షిప్ కప్ ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం జివిఆర్ కరాటే అకాడమీలో లయన్స్ క్లబ్ డిస్టిక్ వాయిస్ గవర్నర్ డాక్టర్ విజయలక్ష్మి గెలుపొందిన విద్యార్థులకు పతకాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నేటి రోజులలో బాలికలకు ఆత్మ రక్షణ విద్యలో ఎంతో అవసరమని ఈ మధ్య కాలంలో మహిళలు బాలికలపై జరుగుతున్న సంఘటనలు దేశంలో ఇక రాకూడదని అన్నారు. మహిళలు బాలికలు ఆత్మ రక్షణ విద్యలు నేర్చుకోవడం ఎంతో మంచిదని చిన్నారులు బాల్యం నుండే అన్ని రంగాల్లో ప్రావీణ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి,అమృతరెడ్డి,గణ సంతోషినిరెడ్డి, షైనీ, అవిజ్ఞ వెంకట్ రెడ్డి,అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గురుకుల కళాశాలలో స్పాట్ కౌన్సెలింగ్..

**జమ్మికుంట, సెప్టెంబర్ 04( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం గంద్రపల్లి లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో కాళీలు వున్నట్లు,వాటికోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు సీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా ఒక ప్రకటనలో ద్వారా తెలిపారు. ఎంపీసీ గ్రూప్ లో ఎస్సి- 14, ఎస్టీ- 2,మైనార్టీ- 1, ఓసి- 1. బైపిసి లో ఎస్సి -3, ఎస్టీ -1, బీ సీ -4, మైనార్టీ - 1, ఓసి -1 కేటగిరీలలో సీట్లు ఖాళీ ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తికర విద్యార్థులు ఈనెల 5న కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు. వివరాల కోసం 799 5010 583, 8500254935 గల ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**హసన్ పర్తి సెప్టెంబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** గత రెండు రోజుల క్రితం కురుస్తున్న అకాల వర్షాలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం నక్షత్ర కాలనీ, బాలానగర్ కాలనీ లో నీట మునిగిన పలు ప్రాంతాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బుధవారం సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీ లోని ప్రతి వాడవాడన తిరుగుతూ సమస్యలను వింటూ గత ప్రభుత్వం స్మార్ట్ సిటీ ఫండ్స్ వినియోగించుకోక తిరిగి వెళ్లిపోగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు వెనక్కి తీసుకురావడం జరుగుతుంది. స్మార్ట్ సిటీ ఫండ్స్ నుంచి 55వ డివిజన్ కి సుమారు 2కోట్ల రూపాయలు నిధులు కేటాయించమని కమిషనర్ ను అడుగుతానని అలాగే సత్వరమే నా సిడిఎఫ్ నిధుల నుంచి 10 లక్షల రూపాయలు ఇచ్చి సీసీ రోడ్, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తానని అలాగే కాలనీ ప్రజలు ఎవరు సీజనల్ వ్యాధులు రాకుండా మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్,తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని,మీరు కూడా జాగ్రత్తగా ఉండి మీ ఆరోగ్యాలను అనారోగ్యం బారిన పడకుండా చూసుకోవాలని చాలని ప్రజలందరూ సమిష్టిగా ఉండి పనులను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారికి తెలియజేయడం జరిగింది..మొదటిసారి నక్షత్ర కాలనీకి విచ్చేసిన ఎమ్మెల్యే కు కార్పొరేటర్ కాలనీ వాసులు బొకే ఇచ్చి శాలువాతో సన్మానించిన జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర రావు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత, జిల్లా నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, 56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, డివిజన్ నాయకులు మార్కరాజు (డైని), రణధీర్, కాలనీ అధ్యక్షుడు సారంగపాణి, కాల్ మీ సొసైటీ సభ్యులు,మహిళలు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పోలీస్ షీ టీమ్ అవగాహన




**మహబూబ్నగర్. సెప్టెంబర్ 04. (మన వార్త ప్రతినిధి).**
డి.జానకి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మహబూబ్‌నగర్ ఆదేశాల మేరకు. బుధవారం ప్రతిభా జూనియర్ కళాశాల మహబూబ్‌నగర్ లో మహబూబ్‌నగర్ మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.శ్రీనివాస్ మరియు మహిళా ఎస్ ఐ పి రాణి మరియు షీ టీమ్ సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.షీ టీమ్ అంటే ఏమిటి మరియు అది ఎలా పని చేస్తుంది, అది వారికి ఎలా ఉపయోగపడుతుంది, ఈవ్ టీజింగ్ పెంచడం సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాలల దుర్వినియోగం, బాల్య వివాహాలు, బాల కార్మికులు, చైల్డ్ లైన్ 1098, బాండెడ్ లేబర్ పోస్కో చట్టం పని, వేధింపులు, మంచి టచ్ మరియు బాడ్ టచ్, యాంటీ ర్యాగింగ్, సెల్ఫ్ డిఫెన్స్, సైబర్ క్రైమ్ షీ టీమ్ ఎల్లప్పుడూ ఇబ్బందుల్లో సహాయం చేస్తుంది, ఎక్కడైనా ఎమర్జెన్సీని సంప్రదించండి 100 డయల్ మరియు షీ టీమ్ నంబర్ 8712659365 మరియు %ూ=% కోడ్ ఇది షీ టీమ్ %డ% సంప్రదించడానికి కొత్త మార్గం. రోడ్డు భద్రత %డ% సైబర్ నేరాలు. మేము సైబర్ క్రైమ్ %డ% సెక్యూరిటీ గురించి వివరించాము, మొత్తం 400 మంది విద్యార్థులను ప్రేరేపించాము.


## ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**హనుమకొండ సెప్టెంబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, సాగునీటిపారుదల, మైనింగ్, మత్స్య, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో ఏర్పాట్లు,నిమజ్జనానికి సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జనానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతాలలో ఒక్కో ప్రాంతంలో సీనియర్ జిల్లా అధికారితో పాటు మరొక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.

## నేలకొరిగిన ఓరుగల్లుకు చెందిన మావోయిస్టు అగ్రనేత



**హన్మకొండ సెప్టెంబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** మావోయిస్టు పార్టీ తొలితరం నాయకుడు మాచర్ల ఏసోబు అలియాస్ జగన్ ఏ దాదా రణదేవ్ఏ దాదా....కేంద్ర కమిటీ సభ్యుడు,కేంద్ర మిలిటరీ ఇన్చార్జ్, మహారాష్ట్ర చత్తీస్గఢ్ బార్డర్ ఇంచార్జ్ మృతి చెందినట్లు దంతేవాడ పోలీసులు ధ్రువీకరించారు. కాగా మరణించిన అగ్రనేత దాదా స్వగ్రామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందినట్లు దంతేవాడ ఎస్పి ప్రకటించారు.

## వరంగల్ కి మొదటి ఒలింపిక్ బహుమతి




**హన్మకొండ సెప్టెంబర్ 4(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించారు. మంగళవారం రాత్రి పారిస్ లో జరిగిన 400 మీటర్ల టీ–20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలవడంతో కాంస్య పతకం సాధించింది. దీప్తి స్వస్థలం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామం.

## వాట్సాప్ గ్రూప్ లో అసభ్యకర మెసేజ్ లు పెట్టిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు

**శంకరపట్నం,సెప్టెంబర్ 05(మనవార్త ప్రతినిధి)**
లోకల్ వాట్సాప్ గ్రూప్ లో అసభ్యకర మెసేజ్లు పెట్టాడని ఓ వ్యక్తిపై గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి అనుసంధానమైన గుడాటిపల్లి లోకల్ వాట్సాప్ గ్రూప్ లో అదే గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి గ్రామ ప్రజలను కించపరిచే విధంగా పరుష పదజాలంతో గ్రామస్తులను కించపరిచే విధంగా మెసేజ్ పెట్టాడని గ్రూప్ అడ్మిన్ తో సహా గ్రామస్తులు అతనిపై కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.